
# సొగసుగా మృదంగ తాళము...

కథ

“అంజుకేం బంగారుబొమ్మ! ఎటొచ్చీ మా శ్రీరాంతోటే తంటా! ఏదో నాలాగా శాస్త్రీయ సంగీతంలో దిట్ట కావాలని వయొలిన్ నేర్పించానే గానీ ఇలా సంగీతం వచ్చిన పిల్లనే చేస్కుంటానని కొత్తరాగం మొదలెడతాడనుకోలేదే చెల్లాయ్!” బాధగా అన్నారు జగన్నాథంగారు.



“చిన్నప్పట్నించి వాడంతేగా అన్నయ్యా! వాడికేం కావాలో వాడికే తెలీదు. ఆ కూర నచ్చదు, ఈ కూర నచ్చదు అని వంకలు పెట్టడం, తీరా నోటికి కాస్త రుచి తగిల్తే కంచం ఖాళీ చెయ్యడం! ఇదీ అంతే! రోజూ చూసే మరదలు పిల్లే అనుకుంటున్నాడుగానీ దాని అందం చందం వాడెప్పుడు సరిగ్గా చూశేడనీ! పద్ధతిగా పెళ్ళిచూపులు ఏర్పాటు చేసి పిలుస్తాగా! ముస్తాబులో దాన్ని చూసేడో సంగీతం వద్దు సాహిత్యం వద్దు ముందు ముహూర్తాలు పెట్టించమంటాడు” ముసిముసిగా నవ్వుతూ అంది శాంత.

“శుభస్య శీఘ్రం!” నవ్వేరు జగన్నాథంగారు.

శాంత ఇల్లు పక్క వీధిలోనే. బట్టల వ్యాపారం చేసే భర్త నాలుగేళ్ళ క్రితం కార్ యాక్సిడెంట్‌లో పోయేడు. ఒక్కగానొక్క కూతురు అంజు. అందాల భరిణె. ఆమె అందాలతో బాటే బావంటే ఆశలూ ఎదిగేయి. మొన్ననే ‘లా’ పూర్తి చేసింది. చీటికీ మాటికీ బావని ఏడిపించడం, తిరిగి అతను ఏడిపిస్తే ఏడవడం, అదేదో ఘనకార్యంలా అమ్మ, నాన్నల్తో చెప్పడం. వాళ్ళిద్దరి గిల్లికజ్జాలు చూసి పెద్దవాళ్ళూ గుంభనంగా నవ్వుకోడం జరిగేవి. వాళ్ళిద్దర్ని చూస్తే ఎవరికైనా అనిపిస్తుంది ‘మేడ్‌ఫర్ ఈచ్ అదర్’ అని.

జగన్నాథంగారికి ద్దరూ మగ పిల్లలే. పెద్దాడు శ్రవణ్, కోడలు ప్రసూన. ఇద్దరూ డాక్టర్లే. తిరుపతిలో ఉద్యోగాలు. రెండోవాడు శ్రీరాం. చిన్ననాటి నుండీ తండ్రి పాడుతోంటే చిట్టి పొట్టి చేతుల్తో తాళం వేసేవాడు. దాంతో సంబరపడి జగన్నాథంగారు శ్రీరాంని సంగీతంలో చేర్చారు. అలా అని చదువుని అశ్రద్ధ చెయ్యలేదు. బ్యాంక్ ఆఫీసర్‌గా ఈమధ్యే జాబ్‌లో చేరిన శ్రీరాం, వయొలిన్ మీద కచేరీలు చేసే స్థాయికెదిగేడు అదే సమయానికి.

జగన్నాథంగారి భార్య కాంతంకి శాస్త్రీయ సంగీతం అంటేనే మహామంట. ఆయన సంగీత సాధన మొదలవడం ఆలస్యం, వంటింట్లో గిన్నెలు, తపేళాలూ ధమాల్ అంటూ మోగేవి. ఆయన విసిగిపోయి ఓ మాట విసిరేడో, కాంతమ్మ ఎగిరెగిరిపడేది.

“చారుకేశి రాగం పాడి చారుపొడి చెయ్యగలరా? కాఫీ రాగం పాడి కాఫీ చెయ్యగలరా! పేద్దబడాయి. తీరి కూర్చుని సాపాసా అంటూ పాకం పట్టడం కాదు” అనేది హేళనగా. బాధగా తలొంచుకుని తమాయించుకునే తండ్రిని చూస్తే మనసు కలుక్కుమనేది శ్రీరాంకి. తల్లి హార్ట్ ఎటాక్‌తో చనిపోయి నాలుగేళ్ళయినా ఆ విషయంలో మాత్రం ఆమెని క్షమించలేదు శ్రీరాం. అప్పటి జ్ఞాపకాలే శ్రీరాం మనసులో ఓ నిర్ణయానికి ఊపిరిపోశాయి కాలక్రమేణా.



డా. పేరాల శ్రవణ్ కుమార్

'సంగీతం రాని అమ్మాయిని ఎట్టి పరిస్థితుల్లోనూ పెళ్ళి చేస్కోకూడదు' అని.

అత్త కూతురు అంజు అంటే శ్రీరాంకి ఇష్టంలేకేం కాదు. మదన ధనువులా ఎదుగుతున్న అంజు తేనె బాణాల్లాటి చూపులు కొన్నేళ్ళుగా అతని గుండెల్ని కొల్ల గొడ్తూనే ఉన్నాయ్. ఇంతప్పటినించి ఆమె అందాల 'పరి పాహ' దశల్ని 'పరివాహాలాతో'సహా అనుభవాలు చేస్తూ ఆ సొగసులకి 'ప్రణామా'లాచరిస్తూ ఆమెతోబాటు ఎది గినవాడే అతనూ!

శ్రీరాం బాత్రూంలో స్నానం చేస్తుంటే టవల్ ఎత్తు కెళ్ళి ఏడిపించే ఆ కొంటెదనం, బర్త్‌డే వచ్చిందంటే

## అడుగుజాడలు

ఏరంగంలోనైనా తమ బంధువులుగానీ, తమ రక్త సంబంధీకులుగానీ ఉంటే ఎంతో స్ఫూర్తిగా ఉంటుంది. ఇప్పుడు షమితాశెట్టి అదే అంటోంది. 'మన గురించి మనకు కొన్ని సంగతులు తెలియవు. మనలో ఉన్న ప్రతిభ గురించి మనకన్నా పెద్దవారికి తెలుస్తుంది. సిని మారంగంలో ప్రవేశించాక శిల్పా నాకు మార్గదర్శిగా మారిపోయింది. ఆమె అడుగుజాడల్లో నేను పయనిస్తు న్నాను. అన్ని విషయాల్లో అక్క చెప్పే సంగతులు వింటాను. ఆతర్వాత నా నిర్ణయాలు నాకుంటాయి' అంటోంది షమితా. అందానికి దిద్దుకునే మెరుగుల్లో కూడా అక్క ఆమెకి ఆదర్శంగా ఉన్నట్టుంది.

స్వయంగా బొబ్బట్లు చేసి తీసుకొచ్చి, తనకీ, మావ య్యకీ కొసరి కొసరి వడ్డించే ఆ మమకారం, ఆరోగ్యం కాస్త బాలేదంటే రాత్రిపగలూ కాలుగాలిన పిల్లిలా తిరు గుతూ సేవలు చేసే ఆ మమత, తనకి తెలినివికాదు. కానీ ఒకటే ఒక లోపం. ఆమెకి శాస్త్రీయ సంగీతం అంటే ఇంట్రెస్ట్ లేదు.

"నీ గొంతు అంత బావుంటుంది కదా! సంగీతం నేర్చుకోరాదూ!" అనేవాడు శ్రీరాం.

"ఆ ఒక్కటీ అడక్కు బావా! అంత ఓపికల్లేవు గానీ..నువు వాయిస్తున్నావుగా చాల్లే..నువ్వు వాయిస్తా నంటే... నేనొద్దంటానా..." కొంటెగా కన్నుగీటుతూ వయొలిన్ తెచ్చి చేతిలో పెట్టి ఎదురుగా కూర్చుం టుంది.

అలవోకగా వంద త్యాగరాజకీర్తనలు వాయించే తనలాంటి వాడికి అంజు తగిన భార్య కాగలదా? ఒక వేళ కొత్తలో ఏదో భరించినా, తర్వాత అమ్మలాగా గిన్నెలూ తపేళాలూ విసుర్తూ, తన సంగీతాన్ని హేళన చేస్తే!

ఆ సందేహంతోటే ఎంత చనువుగా ఉన్నా ఎప్పుడూ అంజుని చేస్కుంటానని చెప్పలేదు. అప్సరసలాంటి మర దలు సరసంగా సై అన్నా ఎప్పుడూ హద్దు మీరలేదు. కానీ రేపు పెళ్ళిచూపులకి రమ్మని అత్తయ్య పట్టుపట్టాం దట. 'జీవితంలో ఒకేసారి తీస్కోవాల్సిన నిర్ణయం...అంజు అందాలకి లొంగకూడదు. నిర్ణయం చెప్పెయ్యాలి..అంజు బాధపడ్డా తనేం చెయ్యలేదు' గట్టిగా నిర్ణయించుకున్నాడు శ్రీరాం.

పెళ్ళికూతురు ముస్తాబులో అంజుని చూసిన వాళ్ళె వరూ శ్రీరాం ఆమెని కాదనగలడని కల్లో కూడా అనుకో లేదు. పెళ్ళి ఖాయమని అనుకుని చుట్టుపక్కల చుట్టపక్కా లంతా సరదాగా తరలివచ్చారు చూపుల 'భాగోతం' చూడ్డానికి.

పాలరాయి లాంటి అంజు వయ్యారాలమీద పట్టు కోల్పోతున్న పట్టు పయ్యెద గుట్టుగా జారుకోబోతుంటే బెట్టుగా పైట సర్దుకుంటోంది అంజు.

"బావకిదేం సరసం? రోజూ చూసే నన్ను పెళ్ళిచూపులు చూడడం?" అసలు విషయం తెలీని అంజు సిగ్గుగా నవ్వుకుంది బావని క్రీగంట చూస్తూ.



"నీకు శాస్త్రీయ సంగీతం వచ్చా?" బుల్లెట్‌లా ప్రశ్న వదిలేడు శ్రీరాం.

నవ్వుతూ తల అడ్డంగా ఊపింది 'నీకు తెలీదా' అన్నట్టు అంజు.

"కనీసం, వర్ణాలు, గీతాలు, ఎట్‌లీస్ట్ అన్నమయ్య కీర్తనలు.."

'సూపొలు చెయ్యడానికి అనొదుకు కావా? ఉన్నవి చాలవూ' అన్నట్టు కొంటె చూపు విసిరింది అంజు.

"కనీసం క్లాసికల్ టచ్ ఉన్న ఓ లలితగీతం..అదీ పాళ్ళేవా?" సీరియస్‌గా రెట్టించాడు.

ఇక లాభం లేదు. బావ సరసానికి కౌంటర్ వెయ్యా ల్సిందే. కొంగు బిగించింది అంజు.

"పాడొచ్చనుకో! కానీ నాకు మూడొస్తే మూమెంటు కూడా వచ్చేస్తుంది బావా! ఇక్కడొద్దుగానీ శోభనం గదిలో పాడ్తాలే" కొంటెగా నవ్వి సన్నగా అంది.

అమ్మలక్కలు కిసుక్కుమని నవ్వి అంజు నెత్తిన సుతారంగా మొట్టేరు.

'భలే సరసం!' అన్నట్టు మగాళ్ళంతా భళ్ళున నవ్వేరు.

"అంజూ! ఐయామ్ డామ్ సీరియస్! కర్నాటక శాస్త్రీయ సంగీతంలో ఓనమాలు రాని నీలాంటి పిల్లని పెళ్ళాడే ప్రసక్తే లేదు. సారీ" కుండబద్దలు కొట్టేడు శ్రీరాం.

అప్పటికి అర్థమైంది అంజుకి అది సరసం కానీ జోక్‌గానీ కాదని.

"బావా! నీకేమైనా పిచ్చా? నాకు సంగీతం రాదని నీకిన్నాళ్ళూ తెలీదూ? ఆ సంగతి ముందే చెప్పచ్చుగా! పెళ్ళి చూపులకెందుకొచ్చేవ్?" కోపంగా అంది హర్ట వుతూ.

"అంజూ! నేను మాట్లాడ్తానుగా! నువ్వుండమ్మా" అంటున్న తల్లిని వారిస్తూ బావని దులిపేస్తోంది 'లా' చదివిన అంజు.

"నువ్వంటే నాకిష్టమని నీకు తెలుసని నాకు తెలీద నుకున్నావా? ఇన్నాళ్ళూ ఎందుకు నాటకం ఆడేవ్? మనసుకీ, మమతకీ విలువలేదా? సంగీతం వస్తే కోతిపి ల్లకైనా తాళికడ్తావా? అందం చందం కూడా అక్ఖ ర్లేదా?"

"ఆ! నీ అంత జగదేకసుందరి ప్రపంచంలో ఉండ దనీ, నీకు రాదు గనుక ఎవరికీ సంగీతం రాదనీ.." వ్యంగ్యంగా అన్నాడు శ్రీరాం.

"బావా! నువ్వు నా అందాల్ని కించపర్చినా ఫర్వా లేదు. కానీ నా ప్రేమని రుచి చూసీ కించపరుస్తున్నావే అందుకు బాధేస్తోంది. నీ టేస్ట్‌లు, మూడ్స్ అన్నీ తెలిసిన దాన్ని, రెడీమేడ్ వైఫ్‌ని, నన్ను కాదంటున్నావే, నిన్ను చూస్తే జాలేస్తోంది. యువారె ఫూల్" ఆవేశంగా అంది అంజు.

"అంత జాలిపడిపోకు! ఆర్నెల్లలోగా నీకంటే అంద మైన, కర్నాటక సంగీత సరస్వతిని పెళ్ళాడకపోతే అర

గుండు గీయించుకుని, అరమీసం తీయించుకుని పబ్లిగ్గా నీకు అపాలజీ చెప్తా!" అంతకంటే ఆవేశంగా శపథం చేశాడు శ్రీరాం.

"గుండు గీయించుకోడానికి రెడీగా ఉండయితే!" నిరసనగా అంటూ కన్నీళ్ళు కళ్ళలోనే దాచుకుని లోపలి కెళ్ళిపోయింది అంజు.

ఇంత గొడవ జరుగుతుందని ఊహించని జగన్నాధంగారు, శాంత నిశ్చేష్టులైపోయారు. ఏటు మాట్లాడ్తే ఏమో అని మౌనంగా వెళ్ళిపోయారు ఆహూతులు.

☆☆☆

"అమ్మాయికి సంగీతం బాగా వొచ్చి ఉండాలి. అందం ఉండాలి" పేరయ్యశాస్త్రికి వివరించేరు జగన్నాధంగారు. అతను తిరిగి తిరిగి కొన్ని సంబంధాలు తెచ్చేడు.

"నీకొచ్చిన ఓ కీర్తన పాడమ్మా!" ఓ సంబంధం చూడ్డానికెళ్ళినప్పుడు అడిగేరు జగన్నాధంగారు.

"ఏం! నాకు సంగీతం ఎందుకు రావాలి? వచ్చినా మీరు పాడమంటే నేనెందుకు పాడాలి? ఇవాళ పాడమన్నారు. రేప్పొద్దున్న డాన్స్ చెయ్యమంటారు. ఆడపిల్లంటే కీలుబొమ్మనుకున్నారా! తోలుబొమ్మనుకున్నారా? మగవాడి అహంకారం..నశించాలి! మీకు బుద్ధి చెప్పాలనే సంగీతం వచ్చుని అబద్ధం ఆడేను" ఓ పిల్ల రెచ్చిపోవడంతో కళ్ళు తేలేసి కాలుకి బుద్ధి చెప్పాల్సొచ్చింది తండ్రీకొడుకులిద్దరూ.

కొంతమందికైతే అసలు కర్నాటక సంగీతం అనేది ఒకటుందని కూడా తెలీదు.

"అందరికీ నచ్చే సినిమా పాటలు మీకు నచ్చవా? అంటే మీలోనే ఏదో డిఫెక్ట్ ఉందన్న మాట! ఇది డెమొక్రసీ అంకుల్! మెజార్టీ జనానికి ఏ సంగీతం నచ్చితే అదే మీరూ నచ్చుకోవాలి" అంటూ ఎదురుదాడికి దిగే అమ్మాయిలు, పిల్లతండ్రులూ కొందరు!

అన్నిట్లోకీ తలమానికం మొన్న చూసిన సంబంధం.

"అమ్మాయి రంభలా ఉంటుంది. పాట మొదలెట్టిందా జనం విరగబడ్తార్ట చూడ్డానికి" ఊదరగొట్టేడు పేరయ్యశాస్త్రి.

"పాట పాడితే వినాలిగాని విరగబడి చూడ్డం ఏమిటీ?" అంటున్న జగన్నాధంగార్ని విసుక్కుని మరీ బయల్దేరదీశాడు శ్రీరాం.

"మసక మసక రాతిరిలో...మల్లెపూల జాతరలో.." బొడ్డుపైకి టీషర్టు, బొడ్డుకిందికి జీన్ ప్యాంటూ వేస్కుని రిథమిక్‌గా ఒళ్ళూపుతూ పాడుతోంది ఆ అమ్మాయి.

అప్పుడర్థమైంది ఆమె పాడ్తుంటే జనం ఎందుకు 'చూస్తారో'

"మా అమ్మాయి రీమిక్స్ ఆల్బంలంటే హాట్ కేకులే అనుకోండి.." ఆమె పాడ్తున్నంతసేపూ చెవిలో గొణుగుతూనే ఉన్నాడు పిల్ల తండ్రి. జగన్నాధంగారు ఇబ్బందిగా లేచారు.

"ఆడియో కంటే వీడియో కాస్త ఎక్కువైంది లెండి!" చల్లగా జారుకుంటూ అనేశాడు శ్రీరాం.

☆☆☆

"ఇది మాత్రం ఖాయం. అమ్మాయి పేరుకి తగ్గట్టే గానకోకిల. పాడేది ఖచ్చితంగా శాస్త్రీయమే. మహాశ్రావ్యమైన పాట" మరో సంబంధం పట్టుకొచ్చేడు పేరయ్యశాస్త్రి. ఈసారి తేడాలొస్తే శాస్త్రిగారి నడ్డి మీద కమాను విరిగే ఒప్పందం మీద శ్రీరాం తండ్రిని ఒప్పించి మరీ కాకినాడ తీస్కెళ్ళాడు. ఒక పక్క అంజుతో చేసిన ఛాలెంజ్! గడువు దగ్గర పడుతోందన్న టెన్షన్!

మండువా లోగిలి లాంటి ఆ ఇల్లు పట్టుకోడం పెద్ద కష్టం కాలేదిద్దరికీ. శ్రావ్యమైన కంఠం..."నిన్నే నెరనమ్మినానురా.." ఆ గానమే దారి చూపించింది.

అసలే శీతాకాల సాయంత్రం...కరెంట్ అప్పుడే పోయినట్టుంది..అద్భుతమైన ఆ స్వరానికీ, రాగానికీ ముగ్ధులైపోతూ అరమోడ్పు కళ్ళతో ఆ ఇంట్లోకి జొరబడి ఒళ్ళు మర్చిపోతూ దొరికిన కుర్చీల్లో కూలబడ్డారు శ్రీరాం, జగన్నాధం.

అంతలో "కుయ్యో.. కుయ్యో" రెండు అపస్వరాలు. విసుగ్గా ఈ లోకంలోకొచ్చేరు తండ్రీకొడుకూ. వాళ్ళతోబాటే కరెంటూ వచ్చింది. తీరా చూస్తే జగన్నాధంగారు వియ్యపురాలి ఒళ్ళో దీవిగా ఆసీనులై ఉన్నారు. శ్రీరాం దేహం కింద 'కాబోయే' మాంగారు అప్పడంలా నలుగుతున్నారు.

"మీ అమ్మాయి గాన మాధుర్యంలో పడి ఎక్కడ కూర్చున్నామో తెలీదుసుమండీ" తొట్రుపాటుగా అంటూ పక్క కుర్చీలో సర్దుకున్నారు జగన్నాధంగారు. పిల్ల తల్లి తప్పటడుగులేస్తూ మొహం తప్పించింది కాఫీ తెస్తానంటూ.

అమ్మాయికి 'గానకోకిల' బిరుదు ఏ సభవారిచ్చేరో, ఆమెకి ఎన్ని ట్రోఫీలొచ్చేయో, చెప్పుకుపోతున్నాడు అప్పటిదాకి అప్పడంలా నలిగిన పిల్లతండ్రి పూరీలా పొంగిపోతూ.

కాఫీ అందుకుంటూ యధాలాపంగా 'పిల్ల'కేసి చూసి గతుక్కుమన్నాడు శ్రీరాం.

అమ్మాయి ఒంటిరంగు జుట్టు రంగుతో పూర్తిగా మ్యాచ్ అవుతోంది.

"పేరుకి తగ్గట్టు కోకిల లాగే ఉంది పాపం!" ఉసూరుమంటూ బస్ ఎక్కేరు జగన్నాధం, శ్రీరాం.

"ఒరే! గడువు దగ్గర పడ్తోంది. త్వరగా ఏదో ఒక సంబంధం కుదుర్చుకో. అసలే అంజుని నలుగుర్లో అవమానించావాయె!" మెత్తగా అంటించారు జగన్నాధంగారు.



## ప్రీతి ప్రేమాయణం

చాలా కాలంగా నెస్ వాడియా అనే బాయ్ ఫ్రెండ్‌తో ప్రీతీ ప్రేమాయణం పాపులర్ అవుతూ వస్తోంది. ఈ విషయమై తాజాగా ప్రీతీ మాట్లాడుతూ- 'నేను నెస్ వాడియాతో డేటింగ్ మొదలెట్టినప్పటి నుంచీ అతను నా జీవితంలో ప్రవేశించిన సంగతిని నేనేరోజూ కొట్టేయలేదు. అలాగని మేమిద్దరం మంచి 'దోస్తులం' అని కూడా చెప్పలేదు. పార్టీలో నేను అతనితో కలిసి కనిపిస్తున్నానంటే అతనికీ నాకూ మధ్య ఏవేవో ఊహించేసుకుంటే నేనేం చేయలేను' అంటూ సగం సగంగా చెప్పింది తప్పితే- ఇంతకీ తమ ప్రేమాయణం పెళ్ళి దాకా వెళ్తుందీ లేనిదీ మాత్రం సెలవివ్వలేదు.

గదువు అయిపోయింది. కళాభారతి ఆడిటోరియం కళకళలాడుతోంది. శ్రీరాంకి సన్మానం అంటూ బంధువుల్ని, మిత్రుల్ని అందర్నీ పిల్చింది అంజు. సింహాసనం లాంటి ఓ కుర్చీలో దిగాలుగా కూర్చున్న శ్రీరాంకి బార్బర్ సుందరం అరగుండు గీశాడు. అరమీసం తీశేడు..హాలంతా నవ్వులు.

ఒళ్ళంతా చెమటలు. లేచి కూర్చున్నాడు శ్రీరాం. 'ఓహ్! కలా!' అరబిందెడు నీళ్ళు తాగి అరలీటరు కన్నీళ్ళు కార్చి కళ్ళు అరమూతలేశాడు.

☆ ☆ ☆

"నాన్నా! ఎం.వి.పీ.కాలనీలో ఓ సంబంధం ఉందంట. అమ్మాయి వీణలో స్టేట్ ఫేమస్ అట. తండ్రి గారి ఉద్యోగరీత్యా ఈమధ్యే వైజాగ్ వొచ్చేర్ట! సంగీతం వచ్చిన అబ్బాయే కావాలట! నా పందెం నెగ్గే రోజొచ్చింది." ఫ్రెండ్ తెచ్చిన సంబంధం వివరాలు చెప్పేడు శ్రీరాం.

నాన్నకి కాస్త నలతగా ఉండడంతో తనొక్కడే బయల్దేరాడు పిల్లని చూడ్డానికి.

గోడనిండా 'కీర్తన' వీణ వాయిస్తున్న ఫోటోలు. మినిస్టర్ల దగ్గర ప్రైజులు తీసుకుంటున్న ఫోటోలు.

"ఏదీ ఓ కీర్తిన వాయించండి!" తను అడగాలనుకున్నది కీర్తనే అడిగేసింది.

"వయోలిన్ తేలేదు" తడబడుతూ అన్నాడు శ్రీరాం.

"మీ అమ్మగారు లేరటగా!" అత్తపోరు లేదన్న ఆనందం కదలాడ్తోంది ఆమె ముఖంలో.

"నాన్నగారున్నారు" కంగారుగా అన్నాడు శ్రీరాం ఏం అనాలో తెలీక.

"అఫ్‌కోర్స్! ఉన్నా ఆయన సంవత్సరంలో ఓ ఆర్నెల్లు మీ అన్నయ్య దగ్గర, మరో ఆర్నెల్లు 'మన' దగ్గర ఉంటారనుకుంటాను. అన్నదమ్ములిద్దరూ 'బర్డెన్'ని ఈక్వల్‌గా షేర్ చేస్కోవాలిగా!" నవ్వుతూ అంది కీర్తన.

"ఆయన్ని మేం బర్డెన్ అనుకోవడం లేదు. వైజాగ్ ఆయన సొంత ఊరు. ఆయన ఎప్పుడూ నాతోనే ఉంటారు" సీరియస్‌గా అన్నాడు శ్రీరాం. అంజు కలల్లోనైనా ఇలా మాట్లాడేదా? మావయ్య మావయ్య అంటూ నాన్న చుట్టూ తిరిగేది. గుండె కలుక్కుమంది తొలిసారి శ్రీరాంకి.

"అహ! ఏం లేదూ! సంగీతం నా ప్రాణం. రోజుకి నాలుగు గంటలు సాధన చేస్తాను. ఆ టైంలో సుగర్ మాత్రలనో, బీపీ మాత్రనో, అన్నం పెట్టమనో డిస్టర్బ్ చేస్తే నాకు మూడాఫ్ అయిపోతుంది. మీ నాన్నగారు సంగీతజ్ఞులే కాబట్టి అర్థం చేస్కోగలరనే అనుకుంటా. అందుకే కాస్త కట్నం ఎక్కువైనా, స్టేటస్ తక్కువైనా సంగీతం వచ్చిన వ్యక్తినే భర్తగా కోరుకునేది కూడా"



చివాల్న లేచాడు శ్రీరాం.

"చూడండి కీర్తనా! సంగీతం ఓ శాస్త్రం. నేర్చుకుంటే వస్తుంది. కానీ సంస్కారం ఉందే అదో సుగుణం. జన్మతః రావాలి. గుడ్‌బై"

☆ ☆ ☆

"ఆదివారం కళాభారతిలో నీ వయొలిన్ ప్రోగ్రాం అటగా! గుర్తుచేద్దామని సభ సెక్రటరీ విశ్వంగారొచ్చేర్రా ఇందాక!"

"అలాగే" అంటూ సరిగా వినిపించుకోకుండా వెళ్ళిపోతున్న కొడుకు కేసి వింతగా చూశారు జగన్నాథంగారు.

"హాయ్ బావా! దారి తప్పేవా?" ఇంటికొచ్చిన బావని నవ్వుతూ పలకరించింది అంజూ.

"దార్లోకే వచ్చాను అంజూ! నీ ప్రేమని గుర్తించలేక.."

"స్టాప్ స్టాప్ బావా! అలా డీలా పడిపోకు! ఆదివారంలోగా నీకు మంచి సంబంధం కుదరొచ్చుగా! ఆరోజు కళాభారతిలో నీ వయొలిన్ ప్రోగ్రాం అంటగా! ఆరోజే ముహూర్తం. కళ్యాణానికో, క్షవర కళ్యాణానికో..నువ్వే చెప్పాలి!" గుండు గీస్తున్నట్లు చేత్తో సైగ చేస్తూ పగలబడి నవ్వుతోంది అంజూ.

తనకీ శాస్తి జరగాల్సిందే ననుకుంటూ బాధగా వెనుదిరిగేడు శ్రీరాం.

☆ ☆ ☆

ఆదివారం...

సభ జనంతో కళకళ లాడ్తోంది.

గుండె గుబగుబ లాడుతోండగా స్టేజెక్కాడు శ్రీరాం. ముందు వరుసలో నెమలికంఠం రంగు పట్టుచీరలో ధగధగా మెరిసిపోతూ అంజూ! చిలిపిగా తననే చూస్తూ నవ్వుతోంది. అన్నంత పనీ చేస్తుందా? గుండె లయ తప్పుతోంది భయంతో. వయొలిన్‌ని శృతి చేయడం ఎప్పుడూ లేనంత కష్టంగా ఉందతనికి.

విశ్వం మైక్ అందుకున్నాడు.

"ఈనాటి సభలో మన శ్రీరాంగారికి మృదంగంపై సహకరించబోతున్న కుమారి గీతాంజలికి ఇదే మొట్ట మొదటి కచేరి. వారిని కరతాళధ్వనులతో స్టేజి మీదికి ఆహ్వానించవల్సిందిగా కోరుతున్నాం"

చప్పట్లు హాలంతా మ్రోగుతున్నాయి.

శ్రీరాం కళ్ళలో సంభ్రమాశ్చర్యాలు. 'నామీద ప్రేమని ఇలా రుజువు చేసుకున్నావా? నాకోసం..ఆర్నెల్లలో సంగీతం నేర్చుకుని..' తను గెలిచేడో వోడేడో తనకే అర్థం కావడం లేదు శ్రీరాంకి. అతని అహం కన్నీటి బొట్టు రూపంలో నేల రాలింది.

'నిన్ను గెలిపించి నేను గెలిచాను బావా!' అన్నట్టు చిలిపిగా నవ్వుతూ మృదంగం శృతి చేస్తున్న అంజు, ప్రేమకి నిర్వచనంలా అనిపించింది.

'సొగసుగా మృదంగ తాళము..జతకూర్చి నిన్ను'..శ్రీరాం చేతిలో వయొలిన్ వయ్యారాలు పోతోంది. కమాన్ కమనీయ రాగం పలుకుతోంది.

అంజు వేళ్ళ మధ్య కళ్యాణ దుందుభిలా మ్రోగుతోంది మృదంగం!

☆

## వాళ్లే నా ఫ్రెండ్స్

చాలామందితో పోలిస్తే అమీషా పటేల్‌కి బాలీవుడ్‌లో ఫ్రెండ్స్ చాలా తక్కువనే అంటారు. దాదాపు పదేళ్లు కావస్తున్నా పట్టుమని పది మంది క్లోజ్‌ఫ్రెండ్స్ కూడా లేరంట. అదేంటిలా అని ఆమెని అడిగామనుకోండి. 'నేనిక్కడికి వచ్చింది ఫ్రెండ్స్‌ని సంపాదించుకోడానికి కాదు. ఫ్రెండ్స్ ఎక్కడైనా దొరుకుతారు. నాకు నచ్చిన వాళ్లతోనే, నా పద్ధతులకు తగిన విధంగా వుండేవాళ్లతోనే నేను ఫ్రెండ్షిప్ చేస్తాను' అని మొహమాటం లేకుండా చెప్పేసింది అమీషా.